26-07-2025
శనివారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 03 | సంచిక : 63 | పేజీలు : 8 | వెల : 5
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి

## ప్రధానిగా మోడీ రికార్డ్



- అరుదైన ఘనత సాధించిన ప్రధాని నరేంద్రమోడీ
- ప్రధానిగా ఇందిరాగాంధీ రికార్డు బ్రేక్

**జయభేరి, న్యూఢిల్లీ, జూలై 25 :**

భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ అరుదైన ఘనతను సాధించారు. నేటికి.. అనగా 2025, జులై 25 నాటికి ఎక్కువ కాలం దేశానికి ప్రధానిగా పనిచేసిన రెండో వ్యక్తిగా నిలిచారు.వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా అధికారంలోకి వచ్చిన మోడీ.. నేటి వరకూ 4,078 రోజులు ఆ పదవిలో ఉన్నారు. దేశానికి అత్యధిక కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన తొలివ్యక్తిగా తొలిప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నిలిచారు. మోడీ సాధించిన ఘనత గతంలో ఇందిరాగాంధీ పేరుపై ఉండేది. 1964నుంచి 1977 మధ్యకాలంలో ఆమె 4077 రోజులు దేశప్రధానిగా పనిచేశారు.జవహర్ లాల్ నెహ్రూ ఆగస్టు 15,1947 నుంచి మే 27,1964 వరకు 16 సంవత్సరాల 286 రోజులపాటు దేశ ప్రధానిగా పనిచేశారు. ఈ రికార్డును ఇప్పట్లో ఎవరూ అధిగమించలేరని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. కాగా.. మోడీ ప్రధాని కాకముందు 2001 నుంచి 2014 వరకు 14 సంవత్సరాలపాటు గుజరాత్ కు ముఖ్యమంత్రిగా పనిచేశారు.



ఈ శతాబ్దపు అతిపెద్ద అబద్దం కాంగ్రెస్ మ్యానిఫెస్టో రేవంత్ ప్రభుత్వ చేతిలో తెలంగాణలోని అన్ని వర్గాలు మోసపోయాయి. ఖర్గే సాక్షిగా చేసిన ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ ను అమలు చేయకుండా రేవంత్ దళిత, గిరిజనులను దగా చేశాడు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచే సత్తా లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ పాలనలో తెర్లు అయిన తెలంగాణను మళ్లీ బాగు చేసుకోవాలంటే కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిందే.. బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్ర స్వప్నాన్ని కేసీఆర్ సాకారం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు చెప్పారు.

# రేవంత్ ప్రభుత్వం పచ్చి దళిత గిరిజన వ్యతిరేకి

### కామారెడ్డి సభలో కేటీఆర్ విమర్శ

**జయభేరి, కామారెడ్డి :**

లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు కేసీఆర్ పోరాడితేనే అంబేద్కర్ రాజ్యాంగం ఆధారంగా తెలంగాణ వచ్చిందన్నారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట్ లో నిర్వహించిన దళిత ఆత్మగౌరవ గర్జనలో పాల్గొన్న కేటీఆర్, చేవేళ్ల ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ ను అమలు చేయకుండా దళిత, గిరిజనులపై అణిచివేతకు పాల్పడుతున్న రేవంత్ ప్రభుత్వాన్ని గద్దె దించేదాకా వదిలి పెట్టమన్నారు. జై తెలంగాణ, జై భీమ్ నినాదాలతో ప్రసంగం మొదలు పెట్టిన కేటీఆర్..డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అన్నారు. వేములవాడ పర్యటనలో ఒక్క ప్లేటు భోజనానికి లక్షా 35 వేల రూపాయలు ఖర్చు చేసిన రేవంత్ రెడ్డి, గురుకులాల్లోని దళిత, బహుజన బిడ్డలకు వంద రూపాయలతో మంచి భోజనం ఇవ్వలేక పోతున్నాడని విమర్శించారు. గురుకులాల్లో రేవంత్ ప్రభుత్వం పెడుతున్న విషం తిని ఇప్పటికే వందలాది విద్యార్థులు చనిపోయారన్నారు. ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి నాడు లింగంపేట బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర పోలీసుల చేతిలో అవమానానికి గురైన సాయిలును కేటీఆర్ ఘనంగా సన్మానించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడిస్తేనే అహంకారంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి, ఆయన తొత్తులకు బుద్ధి వస్తుందన్నారు. సాయిలుకు జరిగిన అవమానం యావత్ తెలంగాణ సమాజానిది అన్న కేటీఆర్, అందుకు కచ్చితంగా బదులు తీర్చుకుంటామన్నారు.
బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ఎంతో ...మిగతాది 2 లో

## కుల సర్వే ఎక్స్ రే కాదు.. సీటీ స్కాన్ కూడా కాదు



- ప్రభుత్వం చేపట్టిన కుల సర్వే తప్పుల తడక
- 52 శాతమున్న బీసీల జనాభా 46 శాతానికి ఎలా తగ్గింది ?
- కాంగ్రెస్ చెప్పుకునే రేర్ డేటా నిజమైతే తక్షణమే కుల సర్వే వివరాలు బయటపెట్టండి
- దమ్ముంటే గ్రామ పంచాయతీల వారీగా కుల సర్వే వివరాలను బహిర్గతం చేయాలి రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సవాల్

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కుల సర్వే తప్పుల తడకగా ఉందని, దాన్ని కాంగ్రెస్ పార్టీ సమాజపు ఎక్స్ రే గా అభివర్ణించడాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా తప్పుబట్టారు. "అది ఎక్స్ రే కాదు.... కనీసం సీటీ స్కాన్ కూడా కాదు" అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ చెబుతున్న రేర్ డేటా నిజమైతే తక్షణమే దాన్ని బయటపెట్టాలని, గ్రామ పంచాయతీల వారీగా, కులాల వారీగా కుల సర్వే వివరాలను బహిర్గతం చేయాలని రాహుల్ గాంధీకి, సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ కవిత సవాలు విసిరారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నదని ధ్వజమెత్తారు. కుల సర్వే పారదర్శకంగా జరగలేదని, అందులో ఎన్నో లోపాలున్నాయని ఎండగట్టారు. 2014లో 52 శాతమున్న బీసీల ...మిగతాది 2 లో



# తెల్లవారక ముందే మద్యం అమ్మకాలు

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో తెల్లవారక ముందే జోరుగా మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. జిల్లా ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి కూతవేటు దూరంలో మద్యం అమ్మకాలు సాగిస్తున్న ఎక్సైజ్ అధికారులు దృష్టి సారించడం లేదు. ఈ ఉదాసీనతకు ఎక్సైజ్ శాఖ అధికారులకు మాముళ్లు అందుతున్నాయనని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**జయభేరి, మహబూబ్ నగర్, జూలై 25:**

బహిరంగానే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు సాగిస్తూ, సమయ వేళలు పాటించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని పాతబస్టాండ్, కొత్తబస్టాండ్, మేలచెర్వు చౌరస్తా, జమ్మిచేడు, రాఘవేంద్ర కాలనీలో మొత్తం జిల్లా కేంద్రంలో 8 వైన్ షాపులున్నాయి. నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10గంటల వరకు మద్యం విక్రయాలు చేపట్టాలి. కాని కొత్తబస్టాండ్, ఓల్డ్ వెజిటేబుల్ మార్కెట్, మేలచెర్వు వైన్ షాపుల పక్కన ఉన్న ఫర్మిట్ రూమ్ ల్లో నిర్వాహకుల కన్ను సన్నల్లో మందుబాబులకు తెల్లవారుజాము నుంచే మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నారు. అంతే కాకుండా అన్ని మండల కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా మద్యం విక్రయాలకు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇలా పర్మిట్ రూమ్ ల చాటున నిర్వాహకులు బహిరంగానే మద్యం విక్రయాలు పాల్పడుతున్నా ఎక్సైజ్ అధికారులు ఎవరూ అటు వైపు తనిఖీలు చేసిన పాపాన పోలేదన్నా విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాలలో సైతం. పచ్చని పల్లెలలో సైతం కొందరు విచ్చలవిడిగా బెల్టు షాపులను నిర్వహిస్తూ యథేచ్ఛగా మద్యం అమ్మకాలను చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. 90, క్వార్టర్, హాఫ్, ఫుల్ కు పరిమాణాన్ని బట్టి అదనంగా ...మిగతాది 2 లో

## ఇంగ్లీషు ఇప్పుడు చాలా అవసరం

- విద్యతోనే సోషల్ డెవలప్ మెంట్
- రాహుల్ గాంధీ

**జయభేరి, న్యూఢిల్లీ :**



ఇంగ్లీషు తోపాటు ప్రాంతీయ భాషలు కూడా ముఖ్యమే రాహుల్ గాంధీ సమాజాన్ని వేగంగా డెవలప్ చేసే శక్తి ఒక్క విద్యకే ఉందన్నారు రాహుల్ గాంధీ. దేశానికి ఇంగ్లీషు విద్య ఇప్పుడుచాలా అవసరం దళిత, ఆదివాసీ పిల్లలు ఇంగ్లీషులో చదవాల్సిన టైం వచ్చిందన్నారు. ఇంగ్లీషు తోపాటు ప్రాంతీయ భాషలు కూడా ముఖ్యమే అన్నారు రాహుల్ గాంధీ. బీజేపీ నేతలు ఇంగ్లీషు వద్దంటున్నారు. వారి పిల్లలు ఏం మీడియంలో చదువుతున్నారో నిలదీయాలన్నారు రాహుల్ గాంధీ. వెనకబడిన వర్గాల పిల్లలు ఇంగ్లీషు చదవకూడదా అని ప్రశ్నించారు రాహుల్ గాంధీ. తెలంగాణలో కులగణన చాలా స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. దేశంలో ...మిగతాది 2 లో

## రాజ్యసభ సభ్యుడిగా కమల్ హాసన్ ప్రమాణం

**జయభేరి, న్యూఢిల్లీ, జూలై 25:**




భారత రాజకీయాల్లో ముఖ్యంగా తమిళనాడు రాజకీయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న సినీ నటుడు, రాజకీయ నాయకుడు కమల్ హాసన్ ఎట్టకేలకు పార్లమెంట్‌లోకి అడుగుపెట్టారు. రాజ్యసభ సభ్యుడిగా ఆయన గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కీలక ఘట్టం ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. కమల్ హాసన్ తన ప్రమాణ స్వీకారాన్ని తమిళ భాషలో చేశారు. అంతకుముందే పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. ఎంపీగా ప్రమాణం చేయనున్నందుకు తానెంతో గర్వపడుతున్నానని అన్నారు.విశ్వనటుడిగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న కమల్ హాసన్.. 2018లో ...మిగతాది 2 లో

## ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసు

- ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మీకి తెలంగాణ హైకోర్టులో షాక్
- తనను నిర్దోషిగా ప్రకటించాలంటూ ఆమె దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌ను కొట్టివేత
- ఈ కేసులో శ్రీలక్ష్మీని దోషిగా తేల్చిన న్యాయస్థానం

**జయభేరి, హైదరాబాద్, జూలై 25:**



ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో షాక్ తగిలింది. ఓఎంసీ కేసులో తనను నిర్దోషిగా ప్రకటించాలంటూ ఆమె దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ కేసులో శ్రీలక్ష్మిని దోషిగా తేల్చింది. న్యాయస్థానం తీర్పుతో శ్రీలక్ష్మిని సీబీఐ విచారించనున్నారు. ఓబుళాపురం మైనింగ్ వ్యవహారం 2006లో శ్రీలక్ష్మి పరిశ్రమల శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## రేవంత్ ప్రభుత్వం పచ్చి దళిత వ్యతిరేకి

ముందు చూపుతో అంబేద్కర్ పెట్టిన ఆ ఆర్టికల్ కారణంగానే తెలంగాణ కల సాకారం అయింది. బోధించు, సమీకరించు, పోరాడు, అన్న బాబాసాహెబ్ బాటలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ ఉద్యమించారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు కేసీఆర్ కొట్లాడితే బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం ఆధారంగా తెలంగాణ వచ్చింది. ఆ మహనీయున్ని గౌరవించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టించుకున్నాము. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమున్నతంగా గౌరవించుకున్నాము. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ఒకే ఒక ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే. అంబేద్కర్ ను అంత గొప్పగా గౌరవించుకున్న ముఖ్యమంత్రి దేశంలో ఇంకెవరూ లేరు. దళితుల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో లక్షలాది దళితులకు మేలు చేయాలన్న సంకల్పంతో దళితబంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారు. దళిత బంధు పేరుమీద కేసీఆర్ 10 లక్షల మాత్రమే ఇస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే 12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రకటించారు. అన్ని ప్రభుత్వ పనుల్లో 26% శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారు. దళిత, గిరిజనులు ఇండ్లు నిర్మించుకుంటే ఆరు లక్షలు ఇస్తామని ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆరు పైసలు కూడా ఇవ్వని సిగ్గులేని ప్రభుత్వం రేవంత్ రెడ్డిది.

ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారు. రెండుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్న కారణంగా మొన్న రైతుబంధు వేశాడు. అరకొరగా రైతు బంధు వేసి సంబరాలు చేసుకోమంటున్న దిక్కుమాలిన ప్రభుత్వం ఇది. కెసిఆర్ రైతులకు 10,000 ఇస్తే తాము 15000 ఇస్తామన్నారు. ముసలి వాళ్లకు ఇస్తున్న 2 వేల పెన్షన్ ను 4000 చేస్తామన్నారు. కెసిఆర్ ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నాడు తాము అధికారంలోకి వస్తే ఇద్దరికీ ఇస్తామన్నారు. అత్తకు 4000 కోడలు 20000 ఇస్తామన్నారు. కాని అధికారంలో వచ్చాక ఈ హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలు చేయడం లేదు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సి ఉంటే దాన్ని చివరకు 12 వేల కోట్లకు కుదించి అది కూడా సగమే చేశారు. ఆడబిడ్డలకు తులం బంగారం, నెలకు 2500 రూపాయలు ఇవ్వడం లేదు. వడ్లకు బోనస్ ఇస్తామని అన్ని బోగస్ మాటలు చెప్పారు. రేవంత్ రెడ్డి అపరిచితుడు సినిమాలో రాము, రెమో లాగా ప్రవర్తిస్తున్నారు. రేవంత్ ప్రభుత్వ అరాచకాలు, దారుణాల నుంచి తెలంగాణ ప్రజలను రక్షించేది ఒక్క కేసీఆర్ నాయకత్వమే. కెసిఆర్.. కేటీఆర్ ఇద్దరి ఉద్యోగాలు ఊడగొడితే మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. కెసిఆర్ ప్రభఉత్వ హయాంలో పూర్తైన నియామకాలకు సిగ్గు లేకుండా ఆఫర్ లెటర్లు ఇస్తూ తామే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. మంది పిల్లల్ని నా పిల్లలని చెప్పుకుంటున్నారు. కెసిఆర్ అప్పులపాలు చేశారని కాంగ్రెస్ వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా కేసీఆర్ ఆపకుండా రైతుబంధు, కేసీఆర్ కిట్లు, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, గురుకులాల్లో సన్న బియ్యం పెట్టారు. రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రమే టకీ టకీమని డబ్బులు పడుతున్నాయి. ప్రజాస్వామ్యంలో ఓటే తూటా. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ ను గెలిపించుకుంటేనే అహంకారంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి, ఆయన తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులకు బుద్ధి వస్తుంది. వేములవాడకు వచ్చిన రేవంత్ రెడ్డి తిన్న భోజనం ఖరీదు ఒక ప్లేటుకు లక్ష 35 వేల రూపాయలు. అందాల పోటీల్లో ఒక్క ప్లేట్ భోజనానికి లక్ష రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వానికి కనీసం వంద రూపాయలతో గురుకులాల పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్న సోయి లేదు. కెసిఆర్ నాయకత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ గురుకులాలు ప్రపంచస్థాయి ప్రమాణాలతో అద్భుతంగా పనిచేశాయి. కాంగ్రెస్ పాలనలో తెర్లు ఐన తెలంగాణలో మళ్లీ బాగుచేసుకోవాలంటే కెసిఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిందే.

## కుల సర్వే ఎక్స్ రే కాదు..

జనాభా 2024కు వచ్చే సరికి 46 శాతానికి ఎలా తగ్గిందని ప్రశ్నించారు. దీన్ని బట్టే ప్రభుత్వం చేసిన కుల సర్వేకు విలువ లేదని తేలిపోయిందని స్పష్టం చేశారు. కాబట్టి గ్రామాల వారీగా వివరాలు బయటపెడితే దూద్ కా దూద్.. పానీ కా పానీ తేలిపోతుందని తెలిపారు. యూరియా కొరతతో రాష్ట్రంలో రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మీన మేషాలు లెక్కించడమేమిటని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. యూరియా కోసం కేంద్ర ప్రభుత్వాన్ని దేబిరించడం కాదని, రాష్ట్రానికి రావాల్సిన కోటాను కొట్లాడి సాధించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "యూరియా సరఫరా చేయలేని ప్రభుత్వం ఎందుకు? వానాకాలం పంట సీజన్ ఆరంభం నుంచే రైతులు అవస్థలు పడుతున్నా పట్టింపేది ?" అని ప్రశ్నించారు. పంట సీజన్ మొదలైన నెలన్నర తర్వాత వ్యవసాయ శాఖపై సమీక్ష చేసిన సీఎం దేశంలో రేవంత్ రెడ్డి ఒక్కరేనేమో అని విమర్శించారు. అయినా కూడా రైతుల కష్టాలు తీరలేదని, నిత్యం యూరియా కోసం ఆగచాట్లు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి కేంద్ర ప్రభుత్వం నిర్లప్తత తోడు కావడంతో మన రైతులు పొలం పనులు వదిలేసి యూరియా కోసం పరుగులు తీస్తున్నారని తెలిపారు.

## ఇంగ్లీషు ఇప్పుడు చాలా అవసరం

సామాజిక న్యాయానికి ఇదో మైలురాయి అని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభినందించారు రాహుల్ గాంధీ. దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాల్సిన అవసరం ఉంది.. కుల గణన నిర్వహణకు ఓ మార్గదర్శకం అన్నారు. కులగణన సక్సెస్ లో నిపుణుల కమిటీ పాత్ర అద్భుతం అన్నారు ఆయన. సరైన డేటా మన చేతిలో ఉంటే ఏదైనా చేయగలం.. ఇప్పుడు తెలంగాణ చేతిలో సంపూర్ణమైన డేటా ఉంది. తెలంగాణ అభివృద్ధికి ఇది ఎంతో తోడ్పడుతుందన్నారు రాహుల్. కులగణన నిర్వహించడం బీజేపీ సర్కర్ ఇష్టపడదు దేశ ముఖచిత్రాన్ని ప్రదర్శించేందుకు బీజేపీ ఇష్టపడదన్నారు రాహుల్ గాంధీ.

## ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసు

తర్వాత మొదలైందని.. లీజు వ్యవహారంలో శ్రీలక్ష్మి అధికారిక దుర్వినియోగానికి పాల్పడ్డారని సీబీఐ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ కపాటియా వాదనలు వినిపించారు. లీజు కేటాయింపులో నిబంధనలు ఉల్లంఘించి, అక్రమ రీతిలో అనుమతులు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఆమె అక్రమాలకు పాల్పడ్డారని చెప్పడానికి పక్కా ఆధారాలు ఉన్నాయని, సాక్ష్యాధారాలు పరిశీలించాకే శ్రీలక్ష్మి పిటిషన్‌పై సీబీఐ కోర్టు తీర్పు వెలువరించిందని న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్‌ను కొట్టివేసింది.ఓబుళాపురం మైనింగ్ కేసు నుంచి తనకు విముక్తి కలిగించాలని శ్రీలక్ష్మి దాఖలు చేసిన పిటిషన్‌ను 2022 అక్టోబర్‌లో సీబీఐ కోర్టు కొట్టివేసింది. దీన్ని సవాలు చేస్తూ తెలంగాణ హైకోర్టులో ఆమె రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణకు అనుమతించిన హైకోర్టు.. శ్రీలక్ష్మిని కేసు నుంచి తప్పిస్తూ తీర్పును వెలువరించింది. అయితే దీనిపై సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సీబీఐ పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. సీబీఐ వాదన వినకుండా ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని తెలిపింది. ఇరు పక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకుని తాజాగా విచారణ జరపాలంటూ పిటిషన్‌ను తిరిగి హైకోర్టుకు పంపించింది. ఈ క్రమంలో సీబీఐ వాదనలు విన్న న్యాయస్థానం.. శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్‌ను కొట్టివేసింది.

## రాజ్యసభ సభ్యుడిగా కమల్ ప్రమాణం

మక్కల్ నీది మయ్యం పార్టీని స్థాపించి ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశించారు. వారసత్వ రాజకీయాలు, అవినీతికి వ్యతిరేకంగా పోరాటం, గ్రామాల సాధికారత కోసం కృషి చేస్తామని ప్రకటించారు. అయితే మకల్ హాసన్ గతేడాదే విపక్ష ఇండియా కూటమితో పొత్తు పెట్టుకున్నారు. ముఖ్యంగా 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకే కాంగ్రెస్ కూటమికి మద్దతు ప్రకటించింది. ఈ ఒప్పందంలో భాగంగానే రాష్ట్రంలోని 39 లోక్ సభ స్థానాలు, పుదుచ్చేరిలోని ఒక స్థానంలో ఎమ్ఎన్ఎమ్ ప్రచారం చేసింది.పోటీ కూడా చేసినప్పటికీ.. కమల్ హాసన్ పార్టీ ఆశించిన ఫలితాలు సాధించలేకపోయింది.ముఖ్యంగా 2025 ఎగువసభ ఎన్నికల్లో ఎమ్ఎన్ఎమ్ పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. ఇలా ఆయన్ను రాజ్యసభకు నామినేట్ చేయగా.. అప్పర్ హౌస్‌లో ప్రవేశించారు. అయితే తాజాగా నేడు 69 ఏళ్ల వయసు కల్గిన కమల్ హాసన్... ప్రమాణ స్వీకారం చేశారు.

# ట్రంప్ బాంబ్...

# అమెరికాలో భారతీయులు వద్దు..

### వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన అమెరికా అధ్యక్షుడు..

### గూగుల్ మైక్రోసాఫ్ట్ టెక్ కంపెనీలో భారతీయులు వద్దు? అన్న

### ఎందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నాడు

### సీనియర్ జర్నలిస్టు కలం నుంచి జాలువారిన కౌంటర్ విత్

### విషయాలపై "జయభేరి" సగర్వంగా అందిస్తున్న

### కడారి శ్రీనివాస్ రాజకీయ సమగ్ర విశ్లేషణ...

జయభేరి, హైదరాబాద్ :

ఇండియా లక్ష్యం అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్న తరుణంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. గూగుల్ మైక్రోసాఫ్ట్ ఇతర టెక్ కంపెనీలో భారతీయులను తీసుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశాడు. ఇప్పటికే ట్రంప్ ట్రేడ్ వార్ మొదలు పెట్టిన సంగతి మనందరికీ తెలిసిందే. వాస్తవానికి ఎందుకు ట్రంప్ కింత కడుపు మంట.. ఇండియా టెక్కిల భవిష్యత్తు ఏమిటి.. డాలర్ డ్రీమ్ గాలిలో కలిసి పోయినట్టేనా.. ఇలా ఎన్నో అనేక ప్రశ్నలు భారతీయులను వేధిస్తున్నాయి.

డోనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలను ఎలా తీసుకోవాలి.



అమెరికాలో ఎక్కువగా ఉద్యోగాలు చేసే దగ్గర మన దేశం వల్ల ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. నిజానికి ఇండియాలో ఇన్వెస్ట్మెంట్ పెట్టే వాళ్ళు కూడా అమెరికా అలాంటి వారిని సెలెక్ట్ చేస్తూ అమెరికాకు వచ్చి పెట్టుబడులు పెట్టండి అని ట్రంప్ ఒకవైపు చెప్తూనే ఇంకోవైపు భారతీయులను గూగుల్ మైక్రోసాఫ్ట్ టెక్కి కంపెనీలో భారతీయులను తీసుకోవద్దని ఘాటు వ్యాఖ్యలు చేశాడు. నిజానికి దీన్ని ఒక్కసారి రాజకీయంగా విశ్లేషించుకుంటే ఫ్రీ ట్రంప్ నడుస్తోంది అని చెప్పొచ్చు. ఎందుకంటే తిక్కరేగి ట్రంప్ ఏ అర్ధరాత్రి ఒక ట్వీట్ చేస్తే అది వివాదాస్పద వ్యాఖ్యలుగా మారిపోతుంది. నిజానికి ట్రంప్ ఇంకో రెండు సంవత్సరాల్లో దిగిపోవాల్సిన అవసరం ఏర్పడుతుంది కాబట్టి అమెరికాలోని ప్రజలకు తానేదో చేస్తున్నట్టుగా చూపించాలని ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నాడని అనుకోవచ్చు. ఎందుకంటే అమెరికాలో అగ్రికల్చర్ సెక్టార్లు ఓవర్సీస్ వార్ నడుస్తోంది. నిజానికి భారత్ ఎలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయకుండా పాలసీ విధానంలో నిక్కచ్చిగా ఉండడం అమెరికాకు ఏ మాత్రం తలవంచకుండా పాలసీ విధానంలో నిర్ణయాలు తీసుకోవడం ట్రంప్ కు మింగుడు పడటం లేదు. నిజానికి అమెరికాలో ప్రతి మూడు కంపెనీల్లో ఒక్కరన్న భారతీయుడు ఆ కంపెనీలో ఉంటున్నాడని ట్రంప్ కు కోపం. ట్రంపు ఇలాంటి వ్యాఖ్యలు చేసిన దాని పర్యాయనుసారంగా ఇండియా వాళ్ళు అమెరికాలో నివసిస్తూ ఇండియన్ ఓవర్సీస్ ప్రజలుగా చలామనవుతున్న వాళ్లకి ఆమోదయోగ్యంగా ఉన్న విద్యార్థులకు చదువుకోవడానికి వెళ్లిన వాళ్లకి హెచ్ వన్ బి వీసాల విషయంలో కొద్దిగా కష్టం దాపురించే అవకాశం కనిపిస్తోంది.

**నిజానికి ట్రంపు తీసుకున్న నిర్ణయాలు ఆచరణాత్మకంగా ఉంటాయా..?**

**ట్రంపు వచ్చిన దగ్గరనుంచి అనేక రకమైనటువంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వస్తున్నాడు. అందులో ట్రేడ్ వార్ అని చెప్తూనే ఒకవైపు ఇండియా అగ్రికల్చర్ సెక్టార్లో తల దూర్చడానికి ప్రయత్నం చేస్తున్న ఇండియా పాలసీ విధానంలో చోటు దక్కనివ్వడం లేదు. అలాగే ఇప్పటికీ అమెరికా యూరప్ జపాన్ బ్రిటన్ ఇలాంటి దేశాలతో సంబంధం కలుపుకుంటూ నే ఇంకోవైపు టారిఫ్ల గొడవను నడిపిస్తూ వివాదాస్పద అధ్యక్షుడిగా మారుతున్నాడు. ట్రంపు చైనాతో పది నుంచి 17% వరకు సుంకాల విధిస్తామని ఆచరణాత్మకంగా వచ్చేసరికి 10 శాతం లోపే విధించాడు. అలాగే జపాన్తో 15% విధిస్తామని చెప్పి పది శాతం వరకే వేధించాడు. చెప్పుకుంటూ పోతే వివిధ దేశాలతో ట్రేడ్ వార్ ను మొదలుపెట్టిన ట్రంప్ ఆచరణాత్మకంగా వచ్చేవరకు అది అమలుకు నోచుకోలేకుండా పోయింది. ఇప్పుడు గూగుల్ మైక్రోసాఫ్ట్ ఇతర టెక్ కంపెనీలను భారతీయులను తీసుకోవద్దనేది అది ఎంతవరకు ఆచరణాత్మకంగా వస్తుంది అనేది వేచి చూడాల్సిందే. ఇక ఇండియాపై ఘాటు వ్యాఖ్యలు చేయడం అమెరికాకు ఒక పెద్ద దెబ్బగా మారొచ్చు. ఎందుకంటే అమెరికాకు సంబంధించిన అన్ని టెక్ కంపెనీలను ఎక్కువగా వాడేది మన భారతీయులే... దాదాపు నాలుగు లక్షల కోట్ల బిలియన్ ప్రజలు యూట్యూబ్ గూగుల్ వాడుతూ ఆదాయాన్ని ఎక్కువగా అమెరికాకు సంపాదించి పెడుతున్నారు. ఎందుకంటే ఎక్కువగా ఇండియాలోనే పని పాట లేని వాళ్ళు ఎక్కువగా యూట్యూబ్ చూస్తూ సోషల్ మీడియాలో టైమును వేస్ట్ చేసుకుంటూ తమ జీవితాన్ని తామే కిల్ చేసుకుంటున్నారు. అమెరికా తో పాటు భారతదేశ కూడా ఇప్పటికే బ్రిటన్ యూరోపియన్ దేశాలతో పాటు జపాన్ ఇలాంటి దేశాలతో రచ్చబండలను ఏర్పాటు చేసుకుంటూ పాలసీ విధానాన్ని పక్కాగా అమలు చేసుకుంటూ వెళ్తోంది.**

ట్రంపు మాటలు వెనక ఐటీ రంగానికి ఏమైనా ఇబ్బంది తలెత్తుతుందా!?

నిజానికి అమెరికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు అమలుకు ఆచరణానికి ఆమోదయోగ్యం కావు. ఎందుకంటే ట్రంప్ ఎప్పుడు ఎలా స్పందిస్తాడో ఎవరికీ తెలియదు. తాను ఘాటు వ్యాఖ్యలు చేసిన వెంటనే తిరిగి భారతదేశంలో మిత్ర దేశం అంటూ చెప్పిన ఆశ్చర్యపోనక్కర్లేదు.నిజానికి ట్రంప్ చేసిన వివాదాస్పద వ్యాఖ్య ఐటి రంగానికి ఒక బెదిరింపు మాత్రమే. ఇలా జరిగితే ఐటీ రంగానికి చాలా పెద్ద దెబ్బ పడే అవకాశం ఉంది. అలాగే 55% ఎక్స్పోర్ట్ మనదేశం నుంచి అమెరికాకు వెళుతుంది కాబట్టి 2500 బిలియన్ డాలర్ల ఎగుమతులు మనమే చేస్తున్నాం. అలాగే అమెరికా జపాన్తో 10% టారిఫ్ ను చేసుకుంటూ 500 బిలియన్ డాలర్ల తో అమెరికా రుణం తీసుకోవడానికి వెంపర్లాడుతూ ఉంది.



కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు, రచయిత, సామాజిక ఉద్యమకారులు

**ఇక అమెరికా అధ్యక్షుడు మాట్లాడిన వివాదాస్పద వ్యాఖ్యలను పరిశీలిస్తే మనవాళ్ళకి అవకాశాలు కావాలనుకుంటూ అక్కడికి వెళ్లే ఆలోచనలో మార్పు ఇకనైనా రావాల్సిన అవసరం ఉంది. అమెరికా టెక్నాలజీ వల్ల మన డబ్బు చాలా ఖర్చు చేస్తున్న భారతదేశంలో చదువుకొని అమెరికాలో వృత్తి వ్యాపారాన్ని చేయడానికి ఇష్టపడుతున్న భారతీయుల ఆలోచనల్లో ఇకనైనా మార్పు రావాలి. అమెరికా అగ్రికల్చర్ సెక్టార్లు చాలా బలహీనంగా ఉంది. మన దేశంపై ఆధార పడాల్సిన అవసరం చాలా ఉంటుంది. విద్య ఉపాధి రంగాలతో పాటు ఐటీరంగం బలపడాలంటే మన దేశంలో చదువుకున్న విద్యార్థులు ప్రతిభావంతులు మన దేశంలోనే కంపెనీలతో ముందుకు నడిస్తే మనదేశంలో నిరుద్యోగం సమూలంగా తగ్గిపోయే అవకాశం కనిపిస్తోంది. అంతేకాకుండా అభివృద్ధి లో కూడా ఐటీరంగం ముందుకెళ్లే అవకాశాలు కనిపిస్తాయి. ఇక అమెరికన్ సాఫ్ట్వేర్ స్టాక్ మార్కెట్లు ఇబ్బందులు పడే అవకాశం కనిపిస్తోంది. స్టాక్ మార్కెట్లో అనుచిత వైఖరి ఆర్థికంగా భారతదేశం వెనుకబడి పోవడానికి కారణాలు కనిపిస్తాయి. ఒకవైపు చైనా తో కలుపుకొని ముందుకు పోతున్న అమెరికా కొన్ని కొన్ని విషయాల్లో భారత్ పై వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేస్తూ వస్తుంది.**

అమెరికా అధ్యక్షుడు అన్న మాటలను భారతీయులందరూ ఒకసారి అర్థం చేసుకొని మనదేశంలో అమెరికా టెక్నాలజీని వాడుతూ యూట్యూబ్ ఫేస్బుక్ ట్విట్టర్ ఇలాంటి ఎన్నో వాటిని వాడుతూ టైం వేస్ట్ చేసుకుంటూ ఆ కంపెనీలకు ఆదాయాన్ని తెచ్చిపెట్టడమే కాకుండా మనల్ని మనం పాడు చేసుకునే విధంగా మన సమయాన్ని వృర్థం చేసుకుంటున్నాం అనే ఆలోచన భారతీయుల్లో స్పష్టంగా కలగాలి. అలాగే ఇక్కడ చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ప్రతిభావంతులు మేధావులు మన దేశంలోనే ఐటీ రంగానికి పెద్దపీట వేస్తూ టెక్నాలజీని వినియోగించుకుంటూ అమెరికా వాళ్ళే ఇక్కడికి వచ్చి ఉద్యోగం చేసే విధంగా మన దేశ పౌరులు ముందుకు రావడానికి ఇదే మంచి అవకాశం. మన దేశంలోని యువత వారి ప్రతిభను అంచనాల్లో కొలువలేం. ఎందుకంటే సింధూరిలో జరిగిన మారణకాండ కు ఆపరేషన్ సింధూరం మొదలుపెట్టిన భారత్ ప్రత్యేకమైన డ్రోన్లను ఏర్పాటు చేసింది మన యువతే... అలాంటి ప్రతిభావంతులైన యువత ముందుకు రావాలి అన్ని రంగాల్లో మన దేశాన్ని ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత యువత భుజ స్కందాలపైనే ఉంది.

## తెల్లవారక ముందే మద్యం అమ్మకాలు

వసూలు చేస్తూ కొందరు దళారులు సొమ్ము చేసుకుంటున్న ఎక్సైజ్ శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు ప్రజల నుంచి బలంగా వినిపిస్తున్నాయి. గ్రామాల ప్రధాన రోడ్ల పక్కనే తాగుతూ ఉండడంతో పొలం పనులకు, ఇతర గ్రామాలకు రాకపోకలు చేసే మహిళలు, మద్యం సేవించని వారు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మద్యం సేవిస్తున్నారని దీంతో మా కుటుంబాలు ఆర్థికంగా చిన్నాభిన్నం కావడంతో పాటు వారి ఆరోగ్యాలు దెబ్బ తింటున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. షాపుల ముందు అపరిశుభ్రత. జిల్లా కేంద్రంలోని పాత కూరగాయల మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద మందుబాబుల ఆగడాలు మితిమీరిపోతున్నాయని సమీపంలోని షాపు ఓనర్లు వాపోతున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా షాపుల ముందు బహిరంగానే మద్యం సేవించడంతో ఖాళీ సీసాలు , గ్లాసులు, కాల్చేసిన సిగరెట్ లు దర్శనమిస్తున్నాయి. షాపుల ముందు మూత్ర విసర్జన చేసి పరిసరాలు దుర్గంధం వెదజల్లేలా చేస్తున్నారని, మద్యం షాపు నిర్వాహకులు మొరపెట్టుకున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని వాపోయారు. షాపుల ముందు రొచ్చు ఉండటంతో వినియోగదారులు నిత్యావసర సరుకులు కొనుగోలు చేయడానికి ముందుకు రావడంలేదని, రొచ్చులో వ్యాపారం ఎలా సాగించాలని వ్యాపారులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

## నూతన సీడీపీఓలకు నియామక పత్రాలు

# అందజేసిన మంత్రి సీతక్క



- తల్లిదండ్రుల సమక్షంలో సీతక్క చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు
- నూతన సీడీపీఓల్లో ఉత్సాహం... తల్లిదండ్రుల్లో ఆనందం
- నియామక కార్యక్రమంలో పండుగ వాతావరణం
- ఇందిరా గాంధీ జయంతి రోజున వేయి నూతన అంగన్వాడీ భవనాలను ప్రారంభిస్తాం
- అప్పటి లోపు వాటి నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశాలు
- సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క

జయభేరి, హైదరాబాద్, జూలై 25:

తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖలో నూతనంగా ఎంపికైన 23 మంది సీడీపీవోలకు నియామక పత్రాలను మంత్రి సీతక్క అందచేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (TGPSC) ద్వారా ఎంపికైన సీడీపీవోలు సచివాలయంలో మంత్రి చేతుల మీదుగా శుక్రవారం నాడు నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది. నూతన సీడీపీఓలతో పాటు వారి తల్లి దండ్రులు, కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉద్యోగ నియామక ప్రక్రియ చేపట్టినందుకు మంత్రికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళా శిశు సంక్షేమ శాఖకు సీడీపీఓలు వెన్నెముకలుగా పని చేస్తారని పేర్కొన్నారు."మీరు పొందిన ఈ ఉద్యోగం ఒక సామాజిక బాధ్యత. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి మద్దతుగా నిలిచే సేవా విభాగంలోకి అడుగుపెడుతున్నారన్న విషయాన్ని మీరెప్పటికీ మరిచిపోవద్దు" అని మంత్రి తెలిపారు. "వేల మంది పోటీ పడిన ఈ పరీక్షలో మీరు మాత్రమే ఉద్యోగాలు పొందరు. ఈ విజయానికి మీరు చూపిన అంకితభావం ప్రధాన కారణం. మీరు నిర్వర్తించే విధుల్లో ఇదే అంకిత భావాన్ని కొనసాగించాలి" అని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు సేవలందించే అదృష్టం మీకు దక్కిందన్నారు. అంగన్వాడీల్లో పోషకాహార లోపం తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యానీ తో పాటు పాలు, గుడ్లను నిరంతరం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను ఆహ్లాద, ఆనంద కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు. చిన్నారుల కోసం యూనిఫామ్స్ ను ఇవ్వడంతో పాటు 57 రకాల ఆటవస్తువులను అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేశామన్నారు. అంగన్వాడీ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడం, లబ్ధిదారులకు అన్ని హక్కులు కల్పించడమే ప్రధాన బాధ్యతగా సీడీపీఓలు పనిచేయాలన్నారు. కొత్తగా నియమితులైన అధికారులందరూ ఫీల్డ్ వర్క్‌ను ప్రాధాన్యంగా తీసుకుని, సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. కార్యాలయాలకు పరిమితం కాకుండా ప్రజల మధ్యకు వెళ్లాలని, ఏ విధమైన రాజకీయ ఒత్తిళ్లకు లోనవకుండా స్వేచ్ఛగా పనిచేయాలని సూచించారు.

# తస్మాత్ జాగ్రత్త..!
# నల్లగొండ జిల్లా కలెక్టర్ తీవ్ర హెచ్చరిక

- అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే కఠిన చర్యలు
- జాబితాలో ఎవరైనా అనర్హులు ఉన్నట్లయితే అందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షిస్తాం
- ఇందిరమ్మ ఇండ్ల పై గ్రామపంచాయతీ కార్యదర్శుల కు ఆదేశాలు
- నల్లగొండ జిల్లా కలెక్టర్ త్రిపాఠి ఐఏఎస్ తీవ్ర హెచ్చరిక



**జయభేరి, నల్లగొండ :**

అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తే ప్రభుత్వ ఉద్యోగం నుండి తొలగిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా గుండ్లపల్లి (డిండి) మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పై గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఆయా గ్రామపంచాయతీల వారిగా నిర్వహించిన సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జాబితాలో ఎవరైనా అనర్హులు ఉన్నట్లయితే అందుకు బాధ్యులైన వారిని అవసరం అయితే ప్రభుత్వ ఉద్యోగం నుండి తొలగిస్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితా తయారీలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు సీరియస్ గా తీసుకోవాలని ,అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన మీదటే ఇందిరమ్మ ఇండ్లకు సిఫారసు చేయాలన్నారు. ఎల్ 3 నుండి ఎల్ 1 కు వచ్చి మంజూరైన ఇండ్లను తక్షణమే గ్రౌండ్ చేయాలని ఆదేశించారు .డిండి మండలంలో ఎల్ 3 జాబితా పై మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి కొత్త జాబితాను రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. ఎక్కడైనా ఇల్లు మంజూరై కట్టుకునేందుకు ఆర్థిక పరిస్థితి బాగాలేని మహిళలకు స్వయం సహాయక మహిళ సంఘాల నుండి రుణమిచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గృహనిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్ ను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అలాంటి వారి జాబితాను తక్షణమే సమర్పించాల్సిందిగా ఆదేశించారు. ఇల్లు మంజూరైనప్పటికి నిర్మించుకునేందుకు ఇష్టం లేనివారి నుండి స్పష్టంగా ధ్రువీకరణ తీసుకోవాలని చెప్పారు. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో అనర్హులకు కూడా ఇండ్లు కేటాయించినట్లు కలెక్టర్ దృష్టికి వచ్చిందని, వారిపై చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఆయా గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యదర్శులు సమగ్ర నివేదిక అందివ్వాలని ఆదేశాలు అందించామని కలెక్టర్ కార్యాలయ కార్యవర్గం తెలిపింది.





## బొంగు చికెన్ బిర్యానీ పాయింట్ ప్రారంభం

- దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్
- తెలంగాణ ఉద్యమ నేత ప్రముఖ అడ్వేకేట్ - గాజులు ఆంజనేయులు

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలో బాబా నూతన బొంగు బిర్యాని పాయింట్ నీ BRS దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ మరియు తెలంగాణ ఉద్యమ నేత ప్రముఖ అడ్వేకేట్ గాజులు ఆంజనేయులు కలిసి నూతన బొంగు బిర్యాని పాయింట్ ప్రారంభించారు అనంతరం బిర్యాని పాయింట్ యజమాని వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నేనావత్ రాంబాబు నాయక్ BRS పార్టీ నెరడగొమ్మ మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని తిరుపతయ్య, ప్రముఖ వ్యాపారి వనం బిక్షమయ్య, ఉస్మాన్, రమేష్ నాయక్, బాబా తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల వారోత్సవాలు నేపథ్యంలో పోలీసులు తనిఖీలు



**జయభేరి, నూగూరు /వెంకటాపురం :**

జూలై 28 నుండి ఆగస్టు మూడో తేదీ వరకు మావోయిస్టు వారోత్సవాలు నేపథ్యంలో పోలీసులు మండలంలోని బోధపురం గ్రామంలోని తిప్పాపురం క్రాస్ వద్ద ఎస్సై కొప్పుల తిరుపతి రావు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి సరైన పత్రాలు లేని వాహనాల యజమానులకు జరిమానాలు విధించారు. ఈ తనిఖీలలో ప్రొహిబిషనరీ ఎస్సైలు సాయికృష్ణ, తిరుపతిరెడ్డి, సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్డెక్కిన ఈ- పంచాయతీ..

- నెలల తరబడి.. జీతాలు లేక కాంట్రాక్టు ఉద్యోగుల వెతలు..
- ఆర్థిక ఇబ్బందులతో ప్రాణాలు పోతున్న పట్టించుకునే నాథుడే లేడు..
- సమయపాలన లేని ఉద్యోగాలు, చేతిలో చిల్లి గవ్వరాని బతుకులు..
- ఈ ప్రశ్నకు బదులేది.. సమాధానం ఎవరు చెప్పాలి..!?
- 2000 మందితో ధర్నాకు దిగిన వైనం
- ఈ బ్రతుకు మారదా..
- హిమాయత్ నగర్ పంచాయతీ రాజ్ కమిషనర్ ఆఫీస్ ముందు ధర్నా



**జయభేరి, నల్గొండ :**

2014, 15 ఈ పంచాయతీ వ్యవస్థ శ్రీకారం చుట్టుకుంది. ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు వివిధ దశల్లో నియమించింది. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లాలోని ఈ పంచాయతీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నియమించింది. ఈ పంచాయతీ ఆపరేటర్లు వీరి సేవలు మరువలేనివి. కానీ జీతాలు లేక వీరి బతుకుల్లో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పట్టించుకునే నాధుడు కనిపించడం లేదని వాళ్ళ బాధను అర్థం చేసుకునే వారే కరువైపోతున్నారని బాధతో ఆందోళనకు దిగారు.ఈ పంచాయతీ ఆపరేటర్ల సేవలు ఒకసారి పరిశీలిస్తే... గ్రామీణ స్థాయిలో.. డెత్ సర్టిఫికెట్, బర్త్ సర్టిఫికెట్, బిల్డింగ్ పర్మిషన్, బ్యూటీషన్స్, ట్రేడ్ లైసెన్స్, హౌస్ టాక్స్ ఆన్లైన్ ఎంట్రీ, ఎలక్షన్స్ వర్క్, ఇద్దరమ్మాయి, ఇండ్ల వర్క్, రాజీవ్ వికాస్ వర్క్, సర్వేల వర్క్. ప్రతిరోజు గ్రామ పంచాయతీల రిపోర్ట్స్ . ఈ గ్రామ్ స్వరాజ్ వర్క్స్, ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ చెక్కల జనరేట్ వర్క్, స్వచ్ఛ భారత్ మిషన్ వర్క్స్, మాస్ వర్క్, ఇన్కమ్ అండ్ ఎక్స్పెండిచర్ ఆన్లైన్ ఎంట్రీ వర్క్, మండల పంచాయతీ ఆఫీస్ లోని రోజువారి పనులు చేయడం జరుగుతుంది. ఇన్ని సేవలు గ్రామస్థాయిలో జరుగుతున్న నల్లగొండ జిల్లాలోని ఈ పంచాయతీలో పనిచేసే వివిధ శాఖల్లో ఉన్న వారికి జీతాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నామని ధర్నాకు దిగారు. నెలల తరబడి జీతాలు లేకపోతే ఎలా బతకాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయలు ఎత్తుకునే వాళ్ళు అలా వచ్చి ఇలా వెళ్ళిపోతారు, కానీ కాంట్రాక్ట్ పద్ధతిలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో కొనసాగుతున్న మాపై ఎందుకు ఈ సవతి ప్రేమను చూపిస్తున్నారు అంటూ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వందల సంఖ్యలో ఈ పంచాయతీ ఉద్యోగులు ఆందోళనకు దిగి తమ కడుపు బాధను పట్టించుకోవాలని ఉన్నతాధికారులను కోరారు.

## రైతు బజార్ తోపుడు బండ్ల చిరు వ్యాపారస్తుల సమస్యలను పరిష్కరించాలి

**జయభేరి, ఎల్బీనగర్ :**



వనస్థలిపురం రైతు బజార్ చిరు వ్యాపారస్తుల తోపుడు బండ్లు కార్మిక సంఘం CITU సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య ఆధ్వర్యంలో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ సీఐగా నూతనంగా ఎన్నికైన మహేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వనస్థలిపురం రైతు బజార్ తోపుడుబండ్ల చిరు వ్యాపారస్తులు వారి సమస్యలు పరిష్కరించాలని సిఐకి విజ్ఞప్తి చేశారు. సిఐటియు ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య CITU. ఎల్బీనగర్ సర్కిల్ అధ్యక్షులు రామస్వామి మాట్లాడుతూ.. వనస్థలిపురం రైతు బజార్ పడక ముందు నుంచి గత 40 సంవత్సరాల నుండి రైతు బజార్ ముందు. చిరు వ్యాపారలు చేస్తూ దాదాపుగా 130 అట్టడుగు పేద కుటుంబాలు చిరు వ్యాపారాలను నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నారు. CITU ట్రేడ్ యూనియన్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఇన్చార్జి ఎక్స్ ఎంపీ మధుయాష్కి గారి సహకారంతో తోపుడు బండ్లు పెట్టించడం జరిగింది. కొంతమంది వారి జీవనం పైన దెబ్బతీయటానికి ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తున్నారు. ట్రాఫిక్ ఇబ్బంది కాకుండా ఈ వ్యాపారం కొనసాగిస్తున్నాము. కొంతమంది బయట నుండి వచ్చి మా బండ్ల ముందు చిరువ్యాపారం చేస్తున్నారు. అందు వల్ల ట్రాఫిక్ ఇబ్బంది అవుతుంది. ట్రాఫిక్ ఇబ్బంది అవుతుం ది.కలగకుండా చిరు వ్యాపారాలు కొనసాగిస్తామని అన్నారు. మేము అందరం ఐక్యంగా ఒక యూనియన్ ఏర్పాటు చేసుకున్నాము. ఆ యూనియన్ ద్వారా ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా వ్యాపారం కొనసాగిస్తామని తెలియజేశారు. యూనియన్ చేసిన నిర్ణయానికి కార్మికులందరం కట్టుబడి ఉంటామని తీర్మానం చేసుకోవడం జరిగింది. ఈ తీర్మానికి వ్యతిరేకంగా తోపుడుబండ్ల కార్మికులు ఎవరైనా ఇబ్బంది కలిగిస్తే వారి పైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సిఐకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు వరలక్ష్మి సహాయ కార్యదర్శి జయమ్మ, చిన్న, ఝాన్సీ, నిర్మల, మంజు, భారతి, అర్జున్, ఋషి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గో గ్రీన్.. బీ క్లీన్.. సేవ్ లైఫ్నారాయణలో వన మహోత్సవం

**జయభేరి, కర్నూలు:**

స్థానిక ఆదోని నారాయణ పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమమును నారాయణ పాఠశాల ఏజీఎం అయినటువంటి రమేష్ కుమార్ అధ్యక్షతన, ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదోని తాలుకా త్రీ టౌన్ ఏఎస్ఐ శివప్రసాద్ పాల్గొని, చెట్లను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ సమస్త జీవకోటికి ప్రాణదారమైనటువంటి చెట్లను గురించి ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. తదనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ నీటికి ఆధారమైన కొండలు, నదులు, సముద్రాలు,సరస్సులు, చెరువులు,మొదలైన అన్నిటిని ఈ చెట్లు రక్షిస్తాయి, అలాగే మనిషి చేసే కాలుష్యం అంతటినీ తమ హృదయంలో దాచుకొని స్వచ్ఛమైన గాలిని మనకు ఇస్తాయని, అలాంటి చెట్లను రక్షించే బాధ్యత మనందరి మీద ఉందని తెలిపారు. విద్యార్థులతో గో గ్రీన్ సేవ్ లైఫ్, చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదాలను పలికిస్తూ పాఠశాల నుండి ఎమ్మిగనూరు సర్కిల్ వైపుగా వెళ్లి మరియు అక్కడి నుండి ఆర్ట్స్ కాలేజ్ వరకు వెళ్లి పాఠశాలకు రావడం జరిగింది.



## కాలనీలో ఓపెన్ జిమ్ గ్రౌండ్ ప్రారంభోత్సవం

**జయభేరి, ఎల్బీనగర్ :**

మన మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ హిల్స్ కాలనీలో ఓపెన్ జిమ్ గ్రౌండ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో, మన ప్రియతమ ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మన డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డితో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీ అంత పరిశీలించడం జరిగిందని, కాలనీని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. కాలనీ సభ్యులు తన దృష్టికి తెచ్చిన వాటర్ సమస్య గురించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తానని కాలనీ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షులు పోచబోయిన జగదీష్ యాదవ్, విజయభాస్కర్ రెడ్డి, రుద్ర యాదగిరి, భాస్కర్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, రామకోటి, అనిల్ కుమార్, నర్సింహ గౌడ్, రవి, సతీష్, అఖిల్, శివ శంకర్, కాలనీ సంక్షేమ సంఘం వారు, కాలనీ వాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

## శ్రీ గణేష్ డ్రగ్ హౌస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్



**జయభేరి, హయత్ నగర్ :**

హయత్ నగర్ లోని కుంట్లూర్ ప్రధాన రోడ్డు మార్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ డ్రగ్ హౌస్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముందుగా డ్రగ్ హౌస్ ఏర్పాటు చేసిన ఉప్పుల మాధ్యగిరి, మొర్రి మల్లేష్, మెండే క్రిష్ణ, మెండే మల్లేష్ లకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా హయత్ నగర్ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డ్రగ్ హౌస్ ఏర్పాటు చేసినందుకు వారు అభినందించారు. ఈ కార్యక్రమం సబ్ ఇన్స్పెక్టర్లు వెంకట్ రెడ్డి, నర్సింహా, బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, బీజేపీ జిల్లా నాయకులు జంజ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరంలో బోనాల పండగ



**జయభేరి, మహేశ్వరం :**

బోనాల పండగ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ డివిజన్ (రామకృష్ణాపురం డివిజన్)లో ఉన్న పోచమ్మ, యల్లమ్మ, మైసమ్మ అమ్మవార్ల గుడి (మూడు గుళ్ళు) వద్ద గురువారం, శుక్రవారం ఉదయం శ్రీ రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం, ఆదివారం రోజున అమ్మవార్లకు బోనాలు సమర్పించుట, సాయింత్రం శ్రీశ్రీశ్రీ మైసమ్మ అమ్మవారి ఫలహర బండి ఊరేగింపు ఉత్సవము వివిధ కాలనీల గుండా శ్రీ ఖిల్లా మైసమ్మ అమ్మవారి దేవాలయం వరకు ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ శాసనసభ్యులు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచన్న గారి లక్ష్మారెడ్డిని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు పున్న గణేష్ నేత, ప్రధాన కార్యదర్శి బండి మధుసూదన్ రావ్, ఉపాధ్యక్షులు గట్ల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పారుశుద్ధ్య సిబ్బందికి కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**జయభేరి, కాప్రా :**

జిహెచ్ఎంసి పారుశుద్ధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధి లోని గ్రౌండ్ లో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి జిహెచ్ఎంసి పారిశుధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. పారిశుద్ధ్య సిబ్బంది సేవలు అభినందనీయమని వారు చేసే సేవకు ఎంత పాలిష్ తోషితం ఇచ్చిన తక్కువే అని, శానిటేషన్ సిబ్బంది ఒక్కరోజు లేకున్న హైదరాబాద్ హస్త వ్యస్తం అవుతుందని వారితో ప్రతి ఒక్కరు కూడా గౌరవంతో మినగాలని కొనియాడారూ. కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, సానిటేషన్ సిబ్బంది, BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు మొదలగువారు పాల్గొన్నారు.

# దివ్యాంగుల, చేయూత పెన్షన్దారుల జిల్లా సన్నాహక సభ విజయవంతం చేయండి

- సిద్ధిపేట జిల్లా ఇన్చార్జ్ మంద కుమార్ మాదిగ
- ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఉబ్బనీ ఆంజనేయులు మాదిగ
- రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం చేయూత పెన్షన్ లన్ని తక్షణమే పెంచాలి
- ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్, ఎంఎస్పి, టిజిడిజేపీసీ పెన్షన్ పెంపుకై పోరాటం చేస్తుంది

జయభేరి, గజ్వేల్, జూలై 25 :



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ 6వేలు, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4 వేలు పెంచాలని డిమాండ్ చేస్తూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జనను విజయవంతం చేయడం కోసం ఆగష్టు 3న గజ్వేల్ దుబ్బాక నియోజకవర్గంల చేయూత పెన్షన్ దారుల జిల్లా మహసభను నిర్వహిస్తున్నామని సిద్ధిపేట జిల్లా ఇన్చార్జ్ మంద కుమార్ మాదిగ తెలిపారు. సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రం లోనీ మార్కెట్ యార్డ్ హల్ లో ఎమ్మార్పిఎస్, విహెచ్పిఎస్, ఎంఎస్పి, టిజీడీజెఎసి వివిధ అనుబంధ సంఘాలలో ఆధ్వర్యంలో మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఉబ్బనీ ఆంజనేయులు మాదిగ అధ్యక్షతన దివ్యాంగుల, చేయూత పెన్షన్ దారుల సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కుమార్ మాదిగ సిద్ధిపేట జిల్లా ఇంచార్జి మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడిన అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు. అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకం, వికలాంగులు, వృద్ధులు, వితంతువులు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని పోరాడి విజయం సాధించిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెల్లరేషన్ కార్డులకు రూ 6 కిలోల బియ్యం పెంపు, మహిళ అత్యాచారాల నిరోధానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అక్ట్ పునరుద్ధరణ మొదలగు వాటి మీద పోరాడి పాలకుల మెడలు వంచి సాధించడం జరిగిందని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లు పెంచాలని కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15 వేలు పెన్షన్లు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. పెన్షన్ దారులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీ ఇచ్చి 19 నెలల గడిచినా నెరవేర్చకుండా ఘోరంగా మోసం చేయడం జరిగిందని అన్నారు. అన్ని రకాల చేయూత పెన్షన్ లను పెంచాలని డిమాండ్ తో జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఆగస్టు 3న గజ్వేల్, దుబ్బాక, నియోజకవర్గం చేయూత పెన్షన్ దారుల మహాసభను నిర్వహిస్తున్నామని దానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని అన్నారు. కావున ప్రతి గ్రామం నుండి చేయూత పెన్షన్ దారులు స్వచ్ఛందంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా కో ఇన్చార్జ్ మల్లిగారి యాదగిరి మాదిగ, ఎమ్మార్పీఎస్ సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు మైస రాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉప అధ్యక్షులు బుడిగే మహేష్, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీహరి సింధు, కుకునూరుపల్లి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కిషన్, జగదేవ్పూర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పోసాని పల్లి రాజు, రాయపోల్ మండల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అయ్యంగారి రవి, ఎంఎస్పి సీనియర్ నాయకులు గడ్డం వెంకటేష్, టీజీడీజెఎసి జిల్లా కోశాధికారి గూడూరి బాబు, టీజీడీజెఎసి ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముక్కపల్లి కనకరాజు, విహెచ్పిఎస్, టీజీడిజేఏసీ నాయకులు సత్తయ్య, గడ్డమీది లక్ష్మీ నరసయ్య, షాదుల్ మియా, దూలం కుమార్, ఉప్పలయ్య, దేవిక, చంద్రకళ, పద్మ, బాలమణి, మల్లయ్య, లక్ష్మారెడ్డి, నర్సింహులు, స్వామి, రాజు, సంతోష్, నరసింహులు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## జులై 27న ఆదివాసి సంఘాల విస్తృతస్థాయి సమావేశం

జయభేరి, నూగూరు/ వెంకటాపురం :

వెంకటాపురం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ ఆవరణలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 9ను పురస్కరించుకొని సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం సంఘల నాయకులు మాట్లాడుతూ జులై 27న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఉదయం 11 గంటలకు ఆదివాసి సంఘాలు,ఆదివాసి మహిళా సంఘాలు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, ఆదివాసి గ్రామ పెద్దలు, మండల పిసా మొబైలైజర్స్, పీసా కమిటీ సభ్యులు, అందరూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9 న ఘనంగా నిర్వహించుటకు అజెండా అంశాలపైన విస్తృతంగా చర్చించుకొని ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా జరుపుటకు అన్ని ఆదివాసి సంఘాలు పాల్గొనవలసిందిగా పలు ఆదివాసీ సంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల నాయకులు పూనేం రామచంద్రరావు,చింత సోమరాజు,పర్షిక సతీష్,,రేగ గణేష్, కనితి వెంకటకృష్ణ,తాటి లక్ష్మణరావు, సోర్లం పుల్లయ్య, కంతి వెంకటేశ్వర్లు, గంగయ్య, రేగ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## లంకెలపాలెం జంక్షన్లో ప్లే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టాలి

- జంక్షన్లో రోడ్డు ప్రమాదాలు అరికట్టాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి డిమాండ్.




జయభేరి, పరవాడ:

లంకెలపాలెం జంక్షన్ లో రోడ్డు ప్రమాదాలు అరికట్టాలని, రోడ్డు ప్రమాద బాధితులకు ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం లంకెలపాలెం జంక్షన్ లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వం లంకెలపాలెం జంక్షన్ లో రోడ్డు ప్రమాదాల నివారించడానికి కట్టుదిట్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్లే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అధిక లోడుతో ప్రయాణిస్తున్న బొగ్గు లారీలను అరికట్టాలన్నారు. ప్రమాదంలో మృతి చెందిన బాధ్యతలను ప్రభుత్వమే ఆదుకోవడానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ కాలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి ఫోటోలతో ప్లే కార్డులు పెట్టి నిరసన ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో సంతోష్, రాజేష్, దీపు, వరుణ్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారం ధర.. తగ్గింది...



జయభేరి, హైదరాబాద్, జూలై 25:

మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ మరే ఇతర లోహానికి లేదని చెప్పాలి. అందుకే చాలా మంది గోల్డ్ మీద ఇన్వెస్ట్ చేసేందుకు ముందుకు వస్తుంటారు. అంతేకాదు..ఆడ, మగ అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ పసిడి మీద మక్కువే. ఒంటి నిండా బంగారం వేసుకోవాలని ఆశపడుతుంటారు చాలా మంది. మార్కెట్ ఒడిదుడుకులు, బంగారంపై ప్రజల్లో ఉన్న డిమాండ్ మేరకు గోల్డ్ రేట్స్ స్థిరంగా ఉండదు.. ఎప్పటికప్పుడూ మారుతూనే ఉంటాయి. గత కొంతకాలంగా బంగారం ధరల్లో విచిత్రమైన మార్పులు కనిపిస్తున్నాయి. గడిచిన కొన్ని రోజులుగా ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన బంగారం ధరలు జులై 24,25తేదీల్లో తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం గోల్డ్ ధర ఎలా ఉందంటే.

**హైదరాబాద్ సహా దేశంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో ఇవాళ్టి బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.**

- భారతదేశం – ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర 10గ్రాములు రూ.1,00,960లు కాగా, 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములు రూ. 92,540లుగా ఉంది.
- ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,01,110లుగా ఉంది. అదే 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ.92,540 లుగా ఉంది.
- ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,00,960, 22 క్యారెట్ల ధర రూ.92,540 ఉంది.
- చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,00,960 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.92,540 గా ఉంది.
- బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,00,960, 22 క్యారెట్ల ధర రూ.92,540 గా ఉంది.
- హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పదిగ్రాముల ధర రూ.1,00,960 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.92,540 లుగా ఉంది.
- విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,00,960, 22 క్యారెట్ల ధర రూ.92,540 లుగా ఉంది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్

జయభేరి, వర్గల్, జూలై 25 :



రాష్ట్రంలో బిజెపి బలంగా ఉందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని శుక్రవారం స్థానిక సంస్థల ఎన్నికల కోసం మండల కేంద్రమైన వర్గల్లో మండల పార్టీ అధ్యక్షుడు బొల్లిపల్లి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక కార్యాశాల నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బీజేపీ పార్టీ జెండా ఎగురవేయాలి అని ధీమా వ్యక్తం చేశారు. అలాగే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అని స్థానాలు కైవసం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.గజ్వేల్ ఎన్నికల ఇంచార్జి, మండల ప్రభారి ఎల్లు రాంరెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఇలాంటి విభేదాలు లేకుండా పనిచేయాలని వారు సూచించారు. సీనియర్ నాయకుడు నందన్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి బీజేపీ కార్యకర్త వచ్చే ఎన్నికల్లో కష్టపడాలి. బీజేపీ అంటే ప్రజలకు ఒక నమ్మకం అని ఎంపీ ఎన్నికల్లో ఎలా కష్టపడమో అలానే కష్టపడి అని స్థానాలు కైవైసం చేసుకోవాలి అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లు వారి అనుకులంగా ఉన్న వారికి ఇస్తున్నారని ప్రతి పేదవారికి ఇచ్చే విధంగా ప్రణాళిక వేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన సంక్షేమ పథకాలు గురించి తెలియజేలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కనకయ్య, మండల కౌన్సిల్ మెంబర్ బుచ్చిరెడ్డి, మండల కోశాధికారి శ్రీనివాస్ గుప్తా, ఉపాధ్యక్షులు యాదగిరి,రవి, మాజీ ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్,ప్రదీప్ గౌడ్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి బబ్బురి రవీందర్, బూత్ అధ్యక్షులు, బీజేపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## రాజరాజేశ్వరి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల

జయభేరి, పరవాడ:

పరవాడ జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ రాంకి సంస్థవారు నిర్మించిన రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయ నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా రాంకీ యాజమాన్యం ఆధ్వర్యంలో రాజరాజేశ్వరి అమ్మవారి శ్రావణమాస ఉత్సవాలు ప్రారంభానికి ముఖ్యఅతిథిగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆహ్వానించి రాంకీ యాజమాన్యంవారు ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పించారు అదేవిధంగా రాంకీ సంస్థ వారు ఏర్పాటు చేసిన మొబైల్ హెల్త్ యూనిట్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ రాంకీ యాజమాన్యం మరియు వారి అనుబంధ కంపెనీలు యాజమాన్యాలు అందరూ ఇక్కడ స్థానికులకు తమ తమ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలను కల్పించి తద్వారా నియోజకవర్గ ప్రజలకు కొంత చేయూతనివ్వాల్సిందిగా కోరారు అలాగే రాజరాజేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై మరియు రాంకీ యాజమాన్య అనుబంధ సంస్థలపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పరవాడ మండలం జనసేన పార్టీ, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై విస్తృత సమావేశం

జయభేరి, వెంకటాపురం, జూలై 25 :



వెంకటాపురం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో విజయాలను అపజయాలను ఉడదుడుకులను తన అనుభవాలను ఈ సందర్భంగా కార్యకర్తలు వివరించారు. కాంగ్రెస్ పార్టీ మహాసముద్రం లాంటిదని పదవులు వస్తుంటాయి పోతుంటాయి కానీ పార్టీ కోసం కష్టపడ్డ వాళ్లకి పార్టీ ఎక్కువ ప్రాధాన్యత ఎప్పుడైనా ఇస్తుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మండల నాయకులు కార్యకర్తలు ప్రతి గ్రామంలోని గడపగడపకు తీసుకు వెళ్లి వివరించాలని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులకు అందుతున్నాయో లేదో తెలుసుకోవాలని అన్నారు. గ్రామాలలో ఏమైనా సమస్యలు తెలుసుకొని పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరు అధైర్య పడద్దని అర్హత ఉన్న ప్రతి కార్యకర్తకు ఇల్లు మంజూరు అవుతుందని తెలిపారు. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అధికారుల అవగాహన లోపం వల్ల ఇబ్బందులు తలెత్తయని రాబోయే, ఎంపీటీసీ జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసే జెడ్పిటిసితో పాటు ఎంపీటీసీలను మండలంలోని 18 సర్పంచ్లను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ ఈమధ్య మండల కాంగ్రెస్ పార్టీలో కలహాలు ఉన్నాయని అక్కడక్కడ ఊహగానాలు వినిపించాయని మండల పార్టీ నాయకులు కార్యకర్తలు అంతా ఒకే కుటుంబంగా కలిసి మెలిసి ఉన్నామని మాలో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు,యూత్ అధ్యక్షులు చిట్టెం సాయి కృష్ణ, మాజీ ఎంపీటీసీలు గార్లపాటి రవి, కొండపర్తి సీతాదేవి నాయకులు కళాధర్ రావు, శ్రీరాముల రమేష్, పల్నాటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సిన్ తో సర్వేకల్ క్యాన్సర్ దూరం

జయభేరి, హైదరాబాద్ :

అవగాహన లేకపోవడంతో సర్వైకల్ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని పలువురు వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. సీరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎస్ఐ) నేతృత్వంలో ప్రజారోగ్య చైతన్యంలో భాగంగా 'కాంకర్ హెచ్పీవీ, క్యాన్సర్ కాంక్లేవ్ 2025' పేరుతో సదస్సు బేగంపేట ఐటీసీ కాకతీయ హోటల్లో నిర్వహించారు. ఇండియన్ మెనోపాజ్ సొసైటీ ఆంకాలజీ కమిటీ చైర్పర్సన్ ప్రొ. ఎం.త్రిపుర సుందరి అధ్యక్షతన వహించారు. గైనకాలజికల్ ఆంకాలజిస్ట్ డా.డి.లీల, గైనకాలజిస్ట్ డా.ఎస్. సుధ, రేడియేషన్ ఆంకాలజిస్ట్ డా. నివలిక రాజమోని, పీడియాట్రీషన్లు డా. ఎం. సురేంద్రనాథ్, డా.కె.పవన్ కుమార్ మాట్లాడారు.. '9 నుంచి 16 ఏళ్లలోపు పిల్లలకు హెచ్పీవీ వ్యాక్సిన్ ఇవ్వాలి. ఇది దేశంలోనే తయారు కావడంతో పాటు అందరికీ అందుబాటు వ్యయంలో లభిస్తోంది. ఈ వ్యాక్సిన్ తీసుకుంటే పురుషుల్లో పెనాల్ క్యాన్సర్, నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉండదు. దీనిపై అవగాహన పెంచడానికి ప్రయత్నం చేస్తామ'ని వివరించారు.

## వారం రోజులు చెదురుముదురు వర్షాలు

జయభేరి, విశాఖపట్నం:

వాతావరణ శాఖ అధికారి జగన్నాధ కుమార్ వాతావరణం కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. ఉపరితల ఆవర్తనం 7.1 కిలోమీటర్లు ఎత్తులో ఆవరించి ఉంది. రాబోయే వారం రోజులు చెదురు మదురు వర్షాలు కురుస్తాయని అన్నారు. రాబోయే ఐదు రోజుల్లో కోస్తా జిల్లాలో ఉరుములు మెరుపులు కూడిన వర్షాలు పడే అవకాశం వుంది. 40 నుంచి 50 కిలోమీటర్ల మేర గాలులు వీస్తాయి. ఉత్తర కోస్తా దక్షిణ ఆసియ మత్స్యకారులకు వేటకు వెళ్లొద్దని సూచనలు చేసాం. అల్లూరి, మన్యం జిల్లాలో భారీ వర్షాలు పడనున్నాయని అన్నారు.

ప్రభాత జయభేరి
www.jayabheridaily.com
జనరల్ న్యూస్
26-07-2025
శనివారం


# బీఎస్పీకి అధికారం ఇవ్వడం ద్వారానే బహుజన జాతుల్లో అభివృద్ధి జరుగుతుంది

- సంక్షేమ పథకాలను ఎరవేసి బహుజన జాతులను ఎల్లకాలం అధికారానికి దూరం చేయాలేరు.
- రాజ్యాధికారంలో బహుజనులకు (sc st bc మత మైనారిటీ ప్రజలకు) సమాన వాటాను అగ్రవర్ణ అధిపత్యా కులాల పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ లు ఇవ్వవు.
- సర్వ సమానత్వం కోసం బీఎస్పీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆత్మగౌరవ ఉద్యమాన్నీ బహుజనలు ఐక్యంగా బలపరచాలి.



**జయభేరి, చర్ల, జులై 25 :**

చర్ల మండల కేంద్రంలో ఉన్న బి ఎస్ పి మండల కార్యాలయంలో మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు కొండా చరణ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆవుల అన్నపూర్ణ అను ఆమెని కొండా చరణ్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అన్నపూర్ణ చేరిక బహుజన ఉద్యమానికి బలం చేకూరుస్తుందని ఆమెకు పార్టీ అండగా ఉంటుందని కొండా చరణ్ అన్నారు ఏళ్ల తరబడి అగ్రవర్ణ ఆధిపత్య భావజాలం కలిగిన కులాల పార్టీలకు అధికారం ఇవ్వడం ద్వారా బహుజనులకు న్యాయం జరగడంలేదని భారత రాజ్యాంగ ఫలాలు బహుజన జాతులకు అందడం లేదని అన్నారు కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ లు బహుజన జాతులకు అధికారం దక్కకుండా కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు.

సంక్షేమ పథకాలను ఎరవేసి బహుజన జాతులను ఎల్లకాలం అధికారానికి దూరం చేయాలేరు తెలిపారు రాజ్యాధికారంలో బహుజనులకు (sc st bc మత మైనారిటీ ప్రజలకు) సమాన వాటాను అగ్రవర్ణ అధిపత్యా కులాల పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ లు ఎన్నటికీ ఇవ్వవు అని అన్నారు కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలో పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీ ప్రజలు ఆ పార్టీలను తక్షణమే వేడాలని అనాదిగా బహుజన జాతులకు నష్టం చేస్తున్న ఈ పార్టీలకు అధికారం ఇవ్వడం అనేది మన వేలుతో మన కంటిని పొడుసుకున్నట్లే అని అన్నారు. రాజ్యాధికారంలో సర్వ సమానత్వం కోసం బీఎస్పీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆత్మగౌరవ ఉద్యమం జరుగుతుందని ఆ ఉద్యమాన్నీ బహుజనలు ఐక్యంగా బలపరచాలనీ కోరారు బీఎస్పీకి అధికారం ఇవ్వడం ద్వారానే బహుజన జాతుల్లో అభివృద్ధి జరుగుతుంది భవిష్యత్తు బిడ్డల రక్షణ కోసం ఉజ్వల భవిష్యత్తు కోసం వచ్చే ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీ ప్రజలు ఐక్యతతో బహుజన బలాన్ని నిరూపించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు గోగికార్ రామలక్ష్మణ్ పార్టీ మండల కార్యదర్శి సామల ప్రవీణ్ పార్టీ మండల కోశాధికారి చెన్నం మోహన్ పార్టీ మండల ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ కుమార్ పార్టీ ఉప్పరగూడెం సెక్టార్ ప్రధాన కార్యదర్శి ఎస్కె జహీరుద్దీన్ భాష పార్టీ మండల నాయకుడు ఎం సందీప్ వర్మ తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

**జయభేరి, తుర్కపల్లి, జూలై 25 :**

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బింగి సాయిలు, పడాల రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో ఒక్కొక్క కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని శుక్రవారం మృతుల కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు బోరెడ్డి మహిపాల్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పసుల సత్యనారాయణ యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆకుల బాలరాజు, కోట జాన్సన్, బింగి బాలయ్య, సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వచ్ సర్వేక్షన్ సర్వే



**జయభేరి, తుర్కపల్లి, జూలై 25 :**

స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా తుర్కపల్లి మండలం తుర్కపల్లి ,గంధమల్ల ,మల్కాపూర్ గ్రామాలను శుక్రవారం కేంద్ర బృందం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో తడి, పొడి చెత్త నిర్వాహన తీరుపై స్వయంగా గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం, పిహెచ్సి సబ్ సెంటర్ ,ప్రభుత్వ పాఠశాలలను, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య నిర్వహణ, మొక్కల సంరక్షణకు తీసుకుంటున్న శ్రద్ధ, వ్యక్తిగత మరుగుదొడ్ల పరిస్థితి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పథకం నిర్వహణ, కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో బృందం అధికారులు వనజ ,జుబేదా బేగం, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,ఎంపీఓ డి. వెంకటేశ్వర్లు, ఏపీవో ఎర్ర నారాయణ, ఈసీ యశోద, పంచాయతీ కార్యదర్శులు శైలజ , చంద్రమౌళి, కొండయ్య ,నాగరాజు, మధు ,సురేష్ ,అరుణ్, నవీన్ ,సందీప్ రెడ్డి, మహమ్మద్ అల్తాఫ్ ,రామ్ నాయక్, పద్మజ, జ్యోతి , ఎస్ బి ఎం జిల్లా కోఆర్డినేటర్లు నాగబాబు మురళి సాంకేతిక సహాయకులు భాస్కర్, ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ పారిశుద్ధ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




## కొమ్మేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి సమయపాలనపై వినతి పత్రం

**జయభేరి, దేవరకొండ :**

జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ రెవెన్యూ డివిజన్లో సమయ పాలన పాటించని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న దేవరకొండ మండలం కొమ్మేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి D.అనిత, డివిజన్లో ఉన్నటువంటి పంచాయతీ కార్యదర్శుల పై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. RDO P.రమణారెడ్డి, MPDO డానియల్ కు వినతి పత్రాలు అందజేస్తూ పంచాయతీ కార్యదర్శులు డి అనిత సమయపాలన పాటించకపోవడం రోజు వారి విధులను, ఉద్యోగం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలకు ఇబ్బందులను కలిగిస్తూ స్థానికంగా ఉండకపోవడం వల్ల ప్రజలు ఎంతో మనోవేదనకు గురవుతున్నారని అదేవిధంగా దేవరకొండ రెవెన్యూ డివిజన్లో ఉన్నటువంటి గ్రామపంచాయతీ కార్యదర్శి కూడా విధుల పట్ల నిర్లక్ష్యం సమయపాలన పాటించకపోవడం పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా గ్రామాలలో ఉండకపోవడం వల్ల ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉండవలసిన వీరే ప్రజలకు ప్రభుత్వంపై వ్యతిరేక భావన కలిగేలా చేస్తున్నారని వారి నిర్లక్ష్య వైఖరి తెలియజేస్తుందని ఇలాంటి వారిపై తక్షణమే విచారణ జరిపించి శాఖపరమైన చర్యలు చేపట్టి ప్రజలకు న్యాయం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల శ్రీను ఆర్మీ, కూరెళ్ళ కృష్ణమాచారి, గడ్డం బిక్షమయ్య, అప్పం వీరయ్య, పాత్లావత్ లక్ష్మణ్ నాయక్, కానుగుల మోహన్, రెడ్డి యాదయ్య, రెడ్డి కోటేశ్వరరావు , గండూరి లక్ష్మణ్, వంగూరి సైదులు, శాంమ్సన్, నేతాల వెంకటయ్య, యాదయ్య గోలి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకం నేపథ్యంలో రెండు కుటుంబాల మధ్య ఘర్షణ



**జయభేరి, యాదాద్రి:**

యాదాద్రిభువనగిరి జిల్లాలో.. ఇందిరమ్మ ఇండ్ల పథకం పచ్చని సంసారంలో చిచ్చు పెట్టింది. సంస్థాన్ నారాయణపురం మండలం, జనగామ గ్రామంలో శిరీష కు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యింది. ఇంటి నిర్మాణ పెట్టుబడి కోసం అత్త, మామలను డబ్బులు అడిగింది శిరీష. ఆ డబ్బుల విషయంలోనే అత్తాకోడళ్ల మధ్య ఘర్షణకు దారితీసింది. ఈ పంచాయితీ కాస్తా పోలీస్ స్టేషన్ కు వెళ్ళింది. అత్త మామలతో పాటు వారి కుటుంబ సభ్యులపైనా కోడలు పిర్యాదు చేసింది. కుటుంబ సమస్య కాబట్టి పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకోవాలని పోలీసులు సముదాయించారు. దీంతో పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకుంటుండగానే.. అత్తా, కోడళ్ల కు చెందిన వర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నాయి. పోలీసుల సమక్షంలోనే పొట్టు పొట్టుగా కొట్టుకున్నారు. గొడవను సద్దుమగించేందుకు పోలీసులు నానా తంటాలు పడాల్సి వచ్చింది. కాసేపు నారాయణపురం పోలీస్ స్టేషన్ ప్రాంగణమంతా యుద్ధ వాతావరణాన్ని తలపించింది. ఈ ఘటనపై ఉన్నతాధికారులు సీరియస్ కావడంతో.. ఆందోళనకారులపై కేసులు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నట్టు సమాచారం.

## అనకాపల్లిలో జిల్లా వికాస తరంగిణి శాఖల ప్రతినిధులు సమావేశం

**జయభేరి, పరవాడ:**



అనకాపల్లి జిల్లా వికాస తరంగిణి శాఖల ప్రతినిధులు సమావేశం అనకాపల్లి మల్లిమనుగులవారి వీధి అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రతీ నిధి వికాస తరంగిణి సెంటర్ కమిటీ సభ్యులు ఎగ్జిక్యూటివ్ అధికారి కె భవానీ ప్రసాద్ మార్గదర్శకాలు జిల్లా కమిటీ సభ్యులకు తెలియ జేయడం జరిగింది. రాబోయే రోజుల్లో వికాస తరంగిణి కార్యక్రమాలు కమిటీ సభ్యులు ఏర్పాటు, నియోజకవర్గం కమిటీ సభ్యులు, మండలం యూనిట్ కమిటీలు, గ్రామంలో శక్తివంతమైన చిత్తశుద్ధి తో భక్తి బావాలు, సేవా భావంతో పనిచేయాలని చెప్పడం జరిగింది. సమాజం లో ప్రతీ వ్యక్తీ లో సేవా భావం పెంచాలని, సమాజం లో ఆరోగ్యం, వైద్యం, సేవా కార్యక్రమాలు గ్రామ స్థాయిలో చెయాలి చెప్పడం జరిగింది. జిల్లా నుంచి గ్రామ స్థాయిలో ఉండే సభ్యులు అందరూ కీ స్వామి జీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళా శాసనాలు అందిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు ప్రమీల, కె ఉమామహేశ్వరి, జిల్లా కోఆర్డినేటర్ ఎస్ శ్రీనివాసరావు, జిల్లా చీప్ కోఆర్డినేటర్ యలమంచిలి రాజు, ఆర్డినేటర్ యలమంచిలి రాజు, పెందుర్తి చీప్ కో ఆర్డినేటర్ కూండ్రపు కృష్ణం నాయుడు, చోడవరం చీప్ కో ఆర్డినేటర్ డి సత్యానారయణ, నర్సీపట్నం చీప్ కో ఆర్డినేటర్ కె సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ మండల కేంద్రంలో సంస్థాగత మండల స్థాయి కార్యశాల

**జయభేరి, దేవరకొండ :**



దేవరకొండ మండల కేంద్రంలో సంస్థాగత మండల స్థాయి కార్యశాల దేవరకొండ మండల పార్టీ అధ్యక్షులు నేనావత్ రాము నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ మండలం చెనమోని రాములు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నరసింహ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థులు ప్రతి గ్రామంలో కాషాయ జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలంతా బిజెపి పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. ప్రతి గ్రామములో రాష్ట్ర జిల్లా మండల నాయకులు బూత్ అధ్యక్షులు ప్రతి ఒక్కరూ స్థానిక ఎలక్షన్లో ప్రతి గ్రామంలో ఎంపీటీసీ స్థానాలు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలు నాయకులకు కోరారు భారత ప్రభుత్వము గత 11 సంవత్సరాల నుంచి మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అభివృద్ధిలో ముందుకు వెళ్తుంది అన్నారు మరియు ప్రతి గ్రామములోని కేంద్ర ప్రభుత్వ పథకాలు గురించి తెలియపరచాలని కార్యకర్తలను కోరారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వము చెప్పిన హామీలు ప్రజలకు అన్యాయం చేసిందని గత ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి చెప్పాలని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పలు పాలు చేస్తున్న ఈ యొక్క పాలకులను బుద్ధి చెప్పేలాగా ప్రజలు అందరూ ఈసారి స్థానిక ఎలక్షన్లు భారతీయ జనతా పార్టీని గెలిపించాలని మండల ప్రజలకు కోరారు కేంద్రం నుండి వచ్చిన గ్రామ పంచాయతీలోని అభివృద్ధి చేస్తున్న ఏకైక ప్రభుత్వం భారత ప్రభుత్వం అది నరేంద్ర మోడీ యొక్క ఆధ్వర్యంలోనే ఈరోజు గ్రామాలలో అనేక సంక్షేమ పథకాలు అందే లాగా చేస్తున్న ప్రభుత్వం బిజెపి కాబట్టి ఈసారి బిజెపిని ఆదరించాలని మండల ప్రజలను కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్, నల్గొండ జిల్లా కౌన్సిల్ నెంబర్ గుండాల అంజయ్య, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ జల్దా భాస్కర్, రెడ్డి శంకర్, మండల ప్రధాన కార్యదర్శి నీలం తిరుపతయ్య, జయప్రకాష్ నాయక్, దేవరకొండ వాసవి క్లబ్ అధ్యక్షులు సముద్రాల సహదేవ్, చిలక రాజు బిక్కు, కోశాధికారి కేలావత్ శంకర్ నాయక్, మండల కార్యదర్శి, బాలస్వామి, కార్యవర్గ సభ్యులు యాదగిరి, హనుమంతు నాయక్, దేవ్ జి, దసురు నాయక్, లచ్చిరాం నాయక్, శ్యామ్ , లక్ష్మణ్, జయరాం నాయక్, వెంకటయ్య, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## అశ్లీల కంటెంట్ ప్రసారాళ్లపై నిషేధం

- కేంద్రం కీలక నిర్ణయం

**జయభేరి, న్యూ డిల్లీ, జూలై 25:**



దేశంలో అశ్లీల కంటెంట్పై నిషేధం ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఏదో ఒక మార్గంలో ఆ కంటెంట్ ని ప్రసారం చేస్తున్నారు కొందరు. కొందరైతే.. అశ్లీల కంటెంట్ కోసం ఏకంగా యాప్స్ని తయారు చేసి.. దాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారు. అలా అశ్లీల కంటెంట్ని ప్రసారం చేస్తున్న యాప్లపై (OTT Apps) కేంద్రం కొరడ ఝుళిపించింది. ఉల్లు, ఎఎల్టిటి సహా 24 యాప్పై కేంద్రం నిషేధం విధించింది. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. 24 యాప్లు, (OTT Apps) వెబ్సైట్లపై నిషేధం విధించిన కేంద్రం.. ఆ వెబ్సైట్లు, యాప్లు ఇంటర్నెట్లో కనిపించకుండా చేయానలి ఇంటర్నెట్ ప్రొవైడర్లను ఆదేశించింది ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఒటిటి ప్రసార యాప్లు, వాటి సర్వీస్ ప్రొవైడర్లు తాము ప్రసారం చేసే కంటెంట్ విషయంలో బాధ్యతయుతంగా ఉండాలని పేర్కొంది. చట్టాలను ఉల్లంఘించే కంటెంట్ను ప్రసారం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది.

**నిషేధించిన వెబ్సైట్లు ఇవే..**

ఉల్లు, ఎఎల్టిటి, బిగ్ షాట్స్, బూమెక్స్, నవరస లైట్, గులాబ్ యాప్, కంగన్ యాప్, బుల్ యాప్, జల్వా యాప్, వావ్ ఎంటర్టైన్మెంట్, లుక్ ఎంటర్టైన్మెంట్, హిట్ ప్రైమ్, ఫినియో, షో ఎక్స్, సోల్ టాకీస్, అడ్డా టివి, హాట్ఎక్స్ విఐపి, హల్చల్ యాప్, మూడ్ఎక్స్, నియాన్ఎక్స్ విఐపి, ఫ్యుగి, మోజ్ఫిక్స్, ట్రైఫ్లిక్స్.

## మండల స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమం




**జయభేరి, కొండమల్లేపల్లి :**

కొండమల్లపల్లి మండల స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో మండల పార్టీ అధ్యక్షుడు భూతరాజు భరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ కన్వీనర్ నక్క వెంకటేష్ యాదవ్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు సూచించారు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం చెందిందని అన్నారు బీ ఆర్ యస్ పార్టీ తెలంగాణలో అంతమైనదని ప్రజలు బీజేపీ వైపే చూస్తున్నారు కాబట్టి పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని అన్నారు అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు భరత్ కుమార్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలో మెజార్టీ స్థానాలు భారతీయ జనతా పార్టీ గెలుచుకుంటుందన్నారు కేంద్ర ప్రభుత్వం రైతులకు ఏటా ఆరువేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తుంది అన్నారు రేషన్ కార్డుల ద్వారా ఒక్కొక్కరికి ఐదు కేజీ ల బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు జంగిటి మల్లేష్ నెల్లికంటి గోపి సున్నం పద్మ ఎర్ర వెంకటేశ్వర్లు బొడ్డు యాదయ్య సాయి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ మాసపు మొదటి శుక్రవారం పూజలు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా అభిషేకం, సామూహిక లక్ష పుష్పార్చన, ఆలయ ప్రధాన అర్చకులు ఘంటసాల సుబ్రహ్మణ్య శర్మ వారి శిష్య బృందం చే ఆలయ కమిటీ వారు వైభవంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, అధ్యక్షులు చీదల్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు ఆర్యవైశ్య సంఘం నాయకులు , ఆర్యవైశ్య సంఘం మహిళ మణులు , తదితరులు పాల్గొన్నారు.




## ఫ్యాన్స్ అలా చేయడంతో హరిహర వీరమల్లు స్క్రీనింగ్ ఆపేసిన యాజమాన్యం

ఒక పెద్ద సినిమా థియేటర్లలో రిలీజ్ అవుతుంది అంటే, అభిమానుల హంగామా మాటల్లో చెప్పలేనిది. థియేటర్ లోపలే కాదు, బయట కూడా పండుగ వాతావరణం నెలకొంటుంది. ఫ్యాన్స్ ఈలలు, అరుపులు, చప్పట్లతో థియేటర్ మారుమోగిపోతుంది. ఇటీవలి విడుదలైన హరిహర వీరమల్లు సినిమాకు కూడా ఇదే తరహా హైప్ కనిపించింది. అయితే యూకేలోని ఓ థియేటర్ లో మాత్రం ఈ అభిమానుల సందడి వివాదంగా మారింది. అక్కడ ప్రేక్షకులు పేపర్లు విసురుతూ, భారీగా కేరింతలతో సినిమాను ఎంజాయ్ చేస్తున్న సమయంలో, థియేటర్ సిబ్బంది గందరగోళానికి భయపడి సినిమా ప్రదర్శనను అర్ధంతరంగా నిలిపివేశారు. సిబ్బందికి సంబంధించిన ఇద్దరు వ్యక్తులు హాల్లోకి వచ్చి, ప్రేక్షకులతో వాగ్వాదానికి దిగారు. ఈ మొత్తం సంఘటనను ఎవరో వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేశారు.ఆ వీడియోలో, స్క్రీన్ మీద "సినిమా నిలిపివేయబడింది" అని స్పష్టంగా కనిపిస్తుంది. అయితే దీనిపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. "సినిమా చూస్తూ చప్పట్లు కొడితే తప్పేమిటి?" అంటూ కొంతమంది అభిమానులు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉంటే, తెలుగు రాష్ట్రాల్లో కూడా హరిహర వీరమల్లు ప్రీమియర్ షోలకు అభిమానులు భారీ ఎత్తున హాజరయ్యారు. హైదరాబాదులో పలు థియేటర్ల వద్ద డీజే షోలు, బ్యాండ్ వాయిద్యాలు, టపాకాయలతో పండుగ వాతావరణం నెలకొంది. పవన్ కళ్యాణ్ సినిమా దాదాపు మూడేళ్ల తర్వాత రావడంతో అభిమానులు ఘనంగా స్వాగతించారు. జూలై 24న విడుదలైన ఈ చిత్రం విడుదల రోజు దేశవ్యాప్తంగా అన్ని భాషల్లో కలిపి రూ. 31.50 కోట్లు వసూలు చేయగా, రిలీజ్ ముందురోజు ప్రీమియర్ షోల నుంచే రూ. 12.7 కోట్లు రాబట్టింది. ఓవరాల్‌గా ఫస్ట్ డే గ్రాస్ కలెక్షన్లు రూ. 44.20 కోట్లను దాటి, పవన్ కళ్యాణ్ కెరీర్‌లోనే హయ్యెస్ట్ ఓపెనింగ్ రికార్డ్ సృష్టించింది. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ సరసన నిధి అగర్వాల్ కథానాయికగా నటించగా, ప్రతి నాయకుడి పాత్రలో బాబి డియోల్ కనిపించి మెప్పించారు.

## రాజకీయాల్లో ఎంట్రీ కోసమేనా?



తమిళ అగ్ర హీరో ధనుష్ తీసుకున్న ఓ నిర్ణయం ఇప్పుడు చెన్నై సినీ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. సాధారణంగా ఫ్యాన్స్‌మీట్స్‌కు దూరంగా ఉండే ధనుష్ ఇక నుంచి ప్రతి ఆదివారం అభిమానుల్ని కలుసుకుంటానని, వారితో ఫొటోలు కూడా తీసుకుంటానని ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. భవిష్యత్తులో రాజకీయ రంగప్రవేశం కోసం ధనుష్ రంగం సిద్ధం చేస్తున్నారని, అందుకే ఫ్యాన్స్‌మీట్‌కు సిద్ధమయ్యారని అంటున్నారు. అభిమానులను కలుసుకునేందుకు ధనుష్ చెన్నైలోని ఓ స్టూడియోను 25 వారాల పాటు బుక్ చేసుకున్నారట. ప్రతి ఆదివారం ఆయన 500 మంది అభిమానుల్ని కలుస్తారని, వారికి ఫొటోగ్రాఫ్ అందిస్తారని ధనుష్ టీమ్ వెల్లడించింది. గతంలో రజనీకాంత్, దళపతి విజయ్ సైతం ప్రతీ ఆదివారం ఫ్యాన్స్‌మీట్ ఏర్పాటు చేసేవారు. ఆరోగ్య సమస్యల కారణంగా రజనీకాంత్ రాజకీయరంగ ప్రవేశాన్ని విరమించుకోగా..దళపతి విజయ్ 'తమిళగ వెట్రి కళగం' పేరుతో రాజకీయ పార్టీని స్థాపించి వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎలక్షన్స్‌లో అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. ఈ నేపథ్యంలో రజనీకాంత్, విజయ్ తరహాలోనే ధనుష్ ఫ్యాన్స్‌మీట్‌కు పూనుకోవడం తమిళనాట ఆసక్తికరంగా మారింది. ఇటీవలే 'కుబేర' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్నారు ధనుష్. ప్రస్తుతం ఆయన తమిళంలో 'ఇడ్లీ కడాయ్', హిందీలో 'తేరే ఇష్క్ మే' చిత్రాల్లో నటిస్తున్నారు.



ప్రస్తుతం వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరించేందుకు రెడీ అయ్యారు మెగాస్టార్ చిరంజీవి. ఇప్పటికే విశ్వంభర చిత్రంలో నటిస్తున్న చిరు.. ఇటీవలే డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో మరో కొత్త ప్రాజెక్ట్ స్టార్ట్ చేసిన సంగతి తెలిసిందే. బింబిసార సినిమాతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు వశిష్ట విశ్వంభర చిత్రానికి దర్శకత్వానికి వహిస్తున్నారు. సోషియో ఫాంటసి యాక్షన్ అడ్వెంచర్ డ్రామాగా వస్తున్న ఈ చిత్రాన్ని సంక్రాంతికి రిలీజ్ చేస్తామని ప్రకటించారు. దీంతో కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. అయితే వరుసగా పోస్టర్స్ రిలీజ్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటినీ పెంచారు మేకర్స్. తాజాగా మరోసారి ఫ్యాన్స్ ముందుకు క్రేజీ అప్డేట్ తీసుకువచ్చారు. విశ్వంభర సినిమా షూటింగ్ ఎట్టకేలకు చివరి దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది. శుక్రవారం ఫైనల్ షెడ్యూల్ షూటింగ్ స్టార్ట్ అయ్యింది. ఇందులో భాగంగా ఓ స్పెషల్ సాంగ్ షూట్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించి ఫోటో పంచుకున్నారు. ఈ పాటకు గణేశ్ ఆచార్య మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తుండగా.. భీమ్స్ సిసిరోలియో మంచి మాస్ డ్యాన్స్ నంబర్ కంపోజ్ చేశారు. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. "విశ్వంభర తన చివరి షెడ్యూల్‌ను అద్భుతమైన డ్యాన్స్ నంబర్ తో ప్రారంభమైంది. మెగాస్టార్ స్టైల్, గ్రేస్ తో గణేష్ ఆచార్య కొరియోగ్రఫీలో ఈ పాటను చిత్రీకరిస్తున్నాం. ప్రేక్షకులకు ఒక అద్భుతమైన ట్రీట్ ఎదురుచూస్తుంది" అని తెలిపారు.

## బీచ్ తీరంలో చీరలో అందాలతో రచ్చ!



బాలనటిగా తెలుగు వెండితెరకు పరిచయమైన ముద్దుగుమ్మ కావ్యా కళ్యాణ్. ఈ బ్యూటీ అల్లు అర్జున్ నటించిన గంగోత్రి సినిమాలో హీరోయిన్ చైల్డ్ హుడ్ పాత్రలో కనిపించింది. వల్లంగి పిట్ట వల్లంగి పిట్టా అంటూ ఆ రోజుల్లోనే తెలుగు అభిమానుల మనసు గెలుచుకుంది ఈ బ్యూటీ. తర్వాత చాలా రోజుల పాటు ఇండస్ట్రీకి దూరంగా ఉన్న నటి ఒక్కసారిగా బలగం సినిమాలో మెరిసింది. జబర్దస్త్ కమెడియన్ వేణు దర్శకత్వంలో తెరకెక్కిన బలగం సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా కావ్యా కళ్యాణ్ చేశారు. ఈ సినిమాతోనే ఈ బ్యూటీ హీరోయిన్‌గా వెండితెరకు పరిచయమైంది ఈ నటి ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన లేటెస్ట్ ఫొటోస్ షేర్ చేస్తూ , అభిమానులను పలకరిస్తూ ఉంటుంది. ముఖ్యంగా బలగం సినిమా తర్వాత ఈ బ్యూటీ గ్లామర్ డోస్ పెంచిందనే చెప్పాలి. వరసగా ఫోటో షూట్ చేస్తూ తన గ్లామర్‌తో యూత్‌ను తన వైపు లాక్కుంటుంది ఈ బ్యూటీ. తాజాగా ఈ చిన్నది బీచ్‌లో సింపుల్ చీరలో తన అందాలతో మాయ చేస్తుంది ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక వీటిని చూసిన ఈ అమ్మడు అభిమానులు ఏంటి బ్యూటీ, బీచ్‌లో చీరలో ఆ అందాల రచ్చ ఏంటీ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి మీరు కూడా ఆ ఫొటోస్ పై ఓలుక్ వేయండి.

## ఆ 40 మందికి అగ్ని పరీక్ష

### బిగ్ బాస్ హౌజ్‌లోకి వెళ్లేందుకు ఆసక్తిచూపుతున్న సామాన్యులు..





ప్రముఖ రియాలిటీ షో 'బిగ్ బాస్' తెలుగు సీజన్ 9 ప్రకటించిన నాటి నుంచి హైప్ ఊపందుకుంది. కింగ్ నాగార్జున మరోసారి హోస్ట్‌గా వ్యవహరించబోతుండటంతో ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. ఇప్పటికే షోకి సంబంధించిన ప్రోమో విడుదల కాగా, ఇది షోపై అమితాసక్తిని కలిగించింది. ఇప్పటి వరకూ సెలబ్రిటీలకే హౌస్‌లోకి ప్రవేశం లభించగా, ఈ సీజన్‌లో మాత్రం నిర్వాహకులు కొత్త ప్రయోగానికి దిగారు. సామాన్యులకు కూడా హౌస్‌లోకి ఎంట్రీ ఇచ్చే అవకాశాన్ని కల్పించారు. దీంతో యువత నుంచి విశేష స్పందన వస్తుంది. వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్లు నిర్వహించి, "బిగ్ బాస్ హౌస్‌లోకి ఎందుకు రావాలనుకుంటున్నారు?" అనే అంశంపై వీడియోలు కోరారు. దీనికి భారీ స్పందన వచ్చింది. వేలాది అప్లికేషన్లలో తొలి దశకు 200 మందిని ఎంపిక చేశారు. ఆ తర్వాత సెల్ఫ్ కాన్ఫిడెన్స్, ఎక్స్‌ప్రెషన్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ ఆధారంగా 100 మందిని షార్ట్‌లిస్ట్ చేశారు. చివరకు వీరిలో నుంచి 40 మందిని ఫైనల్ రౌండ్‌కు ఎంపిక చేశారు. వీరిలో 3 నుంచి 4 మందిని ఎంపిక చేసి, వారిని 'బిగ్ బాస్' హౌస్‌లో ప్రవేశపెట్టనున్నట్టు తెలుస్తోంది. సామాన్యుల ఎంపిక ఈ నెలలోనే పూర్తి చేయాలని షో టీం భావిస్తోంది. సెప్టెంబర్ 7న సీజన్ 9 గ్రాండ్‌గా ప్రారంభం కానుంది. షో స్టార్ మాలో టెలికాస్ట్ అవుతుండగా, జియో హాట్ స్టార్లో డిజిటల్ స్ట్రీమింగ్ కూడా ఉంటుంది.

ఈ సీజన్‌లో పాపులర్ బుల్లితెర యాక్టర్లు, సోషల్ మీడియా సెలబ్రిటీలు, ఫోక్ సింగర్స్, ఓటీటీ స్టార్స్ కంటెస్టెంట్లుగా ఎంట్రీ ఇవ్వనున్నారని టాక్. ఇప్పటి వరకు వినిపిస్తున్న జాబితాలో జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్, జబర్దస్త్ ఐశ్వర్య, బమ్ చిక్ బబ్లూ, రీతూ చౌదరి, సీరియల్ యాక్టర్లు సాయికిరణ్, దేబ్జానీ, కావ్యశ్రీ, కన్నడ నటి కావ్యా శెట్టి, అలేఖ్య చిట్టి, పికెల్స్ ఫేం రమ్య, కల్పికా గణేష్, సుమంత్ అశ్విన్, ఆర్జే రాజ్, శ్రావణి వర్మ, తేజస్విని గౌడ, దీపికా, వర్ష, పరమేశ్వర్ హివ్రాలే, తెలంగాణ ఫోక్ డ్యాన్సర్ నాగదుర్గా దత్తా, ఫోక్ సింగర్ లక్ష్మి వంటి వారు హౌజ్‌లోకి ప్రవేశించచనున్నారని టాక్. ఇవన్నీ ప్రస్తుతానికి సోషల్ మీడియాలో వినిపిస్తున్న పేర్లు మాత్రమే. అధికారిక లిస్టు త్వరలోనే విడుదలయ్యే అవకాశం ఉంది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. **Cell: 9391 544 889. RNI No: TGTEL/25/A0314.** email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com